# మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా



కాంగ్రెస్ శ్రేణులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

- కాంగ్రెస్ ప్రలోభాలను తిప్పికొట్టాలి
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

చారకొండ, అక్టోబర్ 24 : నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయలేని అభివృద్ధి పనులు పదేండ్ల కాలంలో చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని శాంతిగూడెంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 మంది యువకులకు విప్ గువ్వల గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే మూడో సారి అధికారంలోకి తీసుకొస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని, ఈసారి అధికారంలోకి రాగానే మార్చి నుంచే ఆసరా పింఛన్‌తోపాటు తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. గతంలో నిత్యం కరెంట్ కష్టాలతో ప్రజలు, రైతన్నలు అనేక ఇబ్బందులు పడేవారికి నేడు రాష్ట్రంలో 24గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు అధికారంలోకి వస్తే ఏదో ఒరగబెడుతామని ప్రజలను ప్రలోభాలు పెడుతున్నారని, వారిని నమ్మే పరిస్థితులో ప్రజలు లేరని అన్నారు. సీఎం కేసీఆర్ మళ్లీ హ్యాట్రిక్ విజ యం సాధించడం ఖాయమని, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిశెట్టి శ్రీను, జీబీఆర్ యూత్ అధ్యక్షుడు తన్నీరు రామకృష్ణ, నాయకులు సీతయ్య, వెంకటేశ్వర్లు, తోట నాగేంద్ర, హరీశ్, శ్రీను, సురేశ్, నాగేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

## వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక

లింగాల, అక్టోబర్ 24 : మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కొంగరి శ్రీకాంత్‌తోపాటు మరో 100మంది నాయకులు, కార్యకర్తలు మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వ విప్ గువ్వల గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల నుంచి భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అదే విధంగా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేటలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అచ్చంపేటలో 26న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా నిర్వహించే బహిరంగసభ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన మంగనూరు గ్రామస్తులు

# అభివృద్ధిని చూసి ఆకర్షితులై..

- తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

బిజినేపల్లి, అక్టోబర్ 24 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంగనూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 80 మంది ఎమ్మె ల్యే మర్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అదేవిధంగా అల్లీపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 20 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వాతీకిరణ్, విజయ్, నాగిరెడ్డి, సత్యం, తిరుపతయ్య, శివ ఉన్నారు.

## మేడిపూర్‌లో ఖాళీ అయిన కాంగ్రెస్

తాడూరు, అక్టోబర్ 24 : మండలంలోని మేడిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం నేరళ్లపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అయితే మేడిపూర్‌లో వందమందికి పైగా కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గ్రామాల్లో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, బీటీరోడ్లు, విద్యుత్‌తో సౌకర్యాలతోపాటు దుందుభీ వాగులో చెక్ డ్యాంల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సైదులు, రమేశ్, విజయ్, ప్రదీప్, శేఖర్, మహేశ్, లింగం, ఆనంద్ తదితరులు ఉన్నారు. అదే విధంగా ఐతోల్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు వందమంది బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సుజాత జైపాల్‌రెడ్డి, నాయకులు పరమేశ్వర్, రామస్వామి, లింగం, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కమ్మారెడ్డిపల్లి యువకులు

తెలకపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని కమ్మారెడ్డిపల్లి నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి తాము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కమ్మారెడ్డిపల్లికి చెందిన సంతోష్‌కుమార్, శివచంద్ర, బాలరాజు, గణేశ్, బాలరాజు, వంశీ, రాము, కుర్మయ్య, సుధాకర్, రాముడు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ హన్మంతరావు, పార్టీ నాయకులు ఆంజనేయులు, శేఖర్, రాము తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌బలో పేతానికి కలిసి పనిచేద్దాం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని విజయతీరాలకు చేర్చుతాయి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్, అక్టోబర్24 : బీఆర్ఎస్‌ను నమ్మి పార్టీలో చేరిన వారికి తాను అన్ని విధాలా అండగా ఉంటానని, అందరం కలిసి పార్టీ బలోపేతం కోసం పనిచేద్దామని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చింతకుంటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 60మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం కొల్లాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే మన పార్టీని విజయతీరాలకు చేర్చుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్‌రావు, తిలకేశ్వర్‌గౌడ్ ఉన్నారు.



శ్రీశైలం ఆలయ పుష్కరిణిలో నిర్వహించిన తెప్పోత్సవం

## శ్రీశైలంలో ముగిసిన ఉత్సవాలు

- నిజరూప అలంకరణలో భ్రమరాంబదేవి

శ్రీశైలం, అక్టోబర్ 24 : శ్రీశైల మహాక్షేత్రంలో దసరా నవరాత్రులు వైభవంగా ముగిశాయి. దేవీ నవరాత్రుల్లో పది రోజులు వివిధ అలంకారాలలో దర్శనమిచ్చిన శ్రీశైల భ్రమరాంబదేవీ ఆఖరి రోజున నిజరూప అలంకాంరంలో భక్తులకు దర్శనమిచ్చింది. సాయంత్రం అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నందివాహన సేవ నిర్వహించారు. అదే విధంగా ప్రధానాలయంలో ఈశాన్యప్రాంతంలో ఉండే శమీ వృక్షం వద్ద సంప్రదాయ పూజలు చేశారు. దసరా మహోత్సవాలలో భాగంగా ఆఖరిరోజు రాత్రి ప్రాకారోత్సవం అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రధాన గోపురం గుండా లయ పుష్కరిణి వద్ద ప్రత్యేకాలంకరణ చేసిన తెప్పోత్సవం నిర్వహించారు.

# దసరా ఉత్సవం.. నేత్ర పర్వం

- శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు
- ట్యాంక్‌బండ్‌పై సంబురాలు
- ఆకట్టుకున్న మహిళల బొడ్డెమ్మలు
- అలరింపజేసిన జబర్దస్త్ టీం
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు గువ్వల, మర్రి, బీరం, జైపాల్‌యాదవ్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24: జిల్లా కేంద్రంతోపాటు వివిధ మండలాలు, గ్రామాల్లో దసరా ఉత్సవాలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్‌లు ఆయా ప్రాంతాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే బతుకమ్మ వేడుకలకు విద్యుత్ దీపాల అలంకరణలో కనువిందు చేసింది. ముందుగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సంతబజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం ఆనవాయితీగా వస్తున్నట్లుగా కాషాయపు జెండాను సంతబజార్‌లోని వేపచెట్టుకు కట్టిపూజలు చేశారు. అక్కడి నుంచి ట్యాంక్‌బండ్‌కు చేరుకొని శమీ వృక్షానికి పూజలు చేశారు. అనంతరం 'లవ్ ఎన్‌జీకెఎల్' ఘాట్ వద్దకు చేరుకొని సెల్ఫీలు దిగుతున్న యువతతో ఎమ్మెల్యే దంపతులు ముచ్చటిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన స్టేజి వద్దకు చేరుకొని ఎమ్మెల్యే సతీమణి స్వతాగా చిత్రీకరించిన బతుకమ్మ సీడీని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మె ల్యే మర్రి మాట్లాడుతూ ప్రతి ఏడాదిమాదిరిగా నిర్వహించుకునే దసరా వేడుకలకు ఈసారి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిలు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అం దరూ విజయదశమిని సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ట్యాంక్‌బండ్‌పై గల బతుకమ్మ ఘాట్ సమీపంలో మహిళలు బొ డ్డెమ్మలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగు ల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి బొడ్డమ్మలు వేశారు. కేరళ వాయిద్యాలు, కథాకళి కళాకారులు ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ పాటలకు వాయిద్యాలు మోగిస్తూ సందడి చేశారు. కథాకళి కళాకారులతో కలిసి మహిళలు బొడ్డమ్మ వేసేందుకు పోటీపడ్డారు. రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహించిన దసరా సంబురాలు అంబరాన్నంటా యి. అనంతరం మహిళలు, యువతులు బ తుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.



దసరా ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్‌బండ్‌పై బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

### అలరింపజేసిన జబర్దస్త్ టీం

విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలో జబర్దస్త్ టీమ్ సందడి చేసింది. ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టేజీపై జబర్దస్త్ టీమ్ సభ్యులైన బుల్లెట్ భాస్కర్, పొట్టి నరేశ్, సైమా బృందం తమదైన శైలిలో జోక్స్‌తో ప్రజల్లో నవ్వులు పూయించారు.